# పోలీస్ విచారణ

శ్రీ "అమరేంద్ర."

అమావాస్య. అర్ధరాత్రి. మనిషి మనిషి కనపడని కారుచీకటిని చించుకుంటూ "దొంగలు దొంగలు" అన్న కేకలు. కొంచెం సేపు నిశ్శబ్దం. మళ్లా "కొంపనిలువునా దోచేశారు. అమ్మో ఎంత కన్నం!" అని వినిపించింది. ఒక్క నిమిషంలో ఊరంతా హడావిడి! కర్రలు పుచ్చుకొని దొంగల్ని పట్టడానికి పరుగెత్తేవాళ్లుకొందరూ, కన్నం చూడాలని పోయేవాళ్ళు కొందరూ, ఏదో ఊరికే పోయేవాళ్ళుకొందరూ!దొంగలన్న కేకవిని, పిల్లి అయిపోయిన ముసలి కరణంకూడా జనాన్నిచూసి ధైర్యం తెచ్చుకొని చేతిలో ఒకలావు కర్రపుచ్చుకొని కన్నంచూడటానికి పోయాడు. ఇంతమంది జనం సందిడిలోనూ "కొంపనిలువునా దోచేశారర్రోయ్" అన్న యింటివారి ...స్తూనేవుంది. కొంతసేపుండి ముసలికరణం ఊరుకున్న ... ఒకచేత్తో గుండెనూ యింకోచేత్తో కర్రనూ గట్టిగా కొంచెంసేటికిందట యీ బజారున ఎవరో మనుష్యుల ...యింది. ఎవరువా రందామనుకున్నానుకాని...." అని ...గట్టిగా. "చాల్లేవయ్యా మహా ధైర్యస్తుడివి. అట్లాం కేకవేస్తే ఏంమునిగింది? మేమంతా పరిగెత్తుకొచ్చే నీకేంభయం? మెల్లిగా ఇప్పుడంటున్నావ్? పెద్దమనిషీ!" ...డ మూగినవాళ్ళంతా ఆయన్ని కేకలేశారు. పాపం ఆ ...సన కిక్కురుమనకుండావచ్చి కుక్కిమంచంమీద వాలాడు. ...వకుడు ఉన్నట్టుండి "చూడండి ఎంత పేదరికంతో ...మాడుతుంటే దొంటితనంచేశాడో పాపం!" అని తన సిద్ధాంతాన్ని ...ప్పుతూ అన్నాడు. వేంటనే "మన త్యాగమే చెప్పాలి. కూలోళ్ళని నెల్లాళ్ల యింటిచుట్టూ తిప్పించుకుంటూ చెప్పొచ్చావు: సొమ్ముపోయివాళ్ళేడుస్తుంటే?" అని అందరికంఠాలూ మేళవించి ఆ యువకుడి స్వరాన్ని నొక్కేశినయ్. పాపం సిగ్గుతో తల వంచుకొని కుక్కినపేనల్లే ఇల్లుచేరుకున్నాడు యువకుడు. ఇదీ రాత్రిజరిగిన హడావిడి.

వేంతనే రిపోర్టు ఇవ్వటంచేత తెల్లారేటప్పటికే చేరుకున్నారు పోలీసు. చేతులో తుపాకీ—ఎవర్నికాలుద్దామనో!—ఒక చేతులో లాఠీకర్రా, అందకీ ముందు సబిన్స్పెక్టరు, ఆయన వెనక తలకాయిపోలీసూ, తరవాత మామూలు పోలీసులూ- ఊళ్ళోకి రావటమే పెద్ద హడావిడిగా "రైట్ లెఫ్ట్" అని అరుచుకుంటూ వచ్చారు! ఊళ్ళో జనం అంతా వింతగా చూడటానికి గుంపులు గుంపులుగా మూగారు. ఈ పోలీసుపటాలంవెనుక ఊళ్ళో చిన్న కుర్రాళ్ళంతా చోద్యం చూస్తూ తిరుగుతున్నారు. డబ్బుపోయి యింటివాళ్ళేడుస్తుంటే ఇనస్పెక్టరుగారికి ఫలహారం! కాఫీ!

కన్నం పరీక్షచేయటం మొదలుపెట్టారు. జనం అంతా మూగారు. ఇనస్పెక్టరుగారు కళ్ళు పెద్దవిచేసి కన్నందగ్గర తలపెట్టి పరీక్షిస్తున్నారు. లోపల "ఇది కత్తితో పొడిచిందా? పలుగుతో పొడిచిందా?" అని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. ఇంతలో ఉన్నవాడుండక తలకాయిపోలీసు "సార్ ఇది పలుగుతో పొడిచిన కన్నంలాగుంది" అన్నాడు. ఇనస్పెక్టరు "ఔనౌను చూడు పలుగుతో పొడిచినట్లు స్పష్టంగా కనపడుతోంది. అక్కడక్కడ మొన ఆనవాలు కనిపిస్తోంది" అని అన్నాడు. తలకాయిపోలీసు మళ్ళాపస్తాయిస్తూ "సార్ ఇది కత్తితో పొడిచినట్లుందండీ" అన్నాడు. ఇనస్పెక్టరు "ఔనౌను. నేనూ అదే అనుకుంటున్నాను. చూడు కత్తితో పొడిచినగుర్తులల్లా కనపడుతుందంటే" అన్నాడు వెంటనే. "కన్నం దేనితో పొడిస్తే ఏం? ఆ దొంగ వెధవల్నిపట్టి సొమ్ము దొరికేట్టు చూడాలి" అని జనంలోంచి ఒక ముసలితాతగొంతు వినపడింది. ఇనస్పెక్టరు" ఔనౌను. నేనూ అనుకుంటున్నాను" అన్నాడు ఏమాత్రం ఆలోచించకుండా.

*　　*　　*

తరువాత విచారణ మొదలైంది. ఊళ్ళోఉన్న కొత్త ఊరివాళ్ళందర్నీ పిలిపించారు. "మీ దుంప తెంపిస్తామ్. నిజం చెప్పకపోతే" అని బెదిరించారు పోలీసులు. కాని ఇద్దర్నితప్ప మిగతా వాళ్ళందర్నీ విడిచిపెట్టారు. ఇనస్పెక్టరు మళ్లా వాళ్ళందర్నీ పిలిపించి ఒక్కొక్కణ్నీ "నీపేరేమిటి? ఈ ఊరెప్పుడొచ్చావు? ఎందుకొచ్చావ్? దొంగతనం విషయం నీకు తెలుసనుకుంటా. ఏయ్ హెడ్, ఈతని విషయంలో నీ అభిప్రాయమేమిటి?" అని అడుగుతున్నాడు. తలకాయిపోలీసు కొందరి విషయంలో "వీడొత్తి దొంగ వెధవండీ" అనీ, కొందరి విషయంలో "ఈయన చాలా మోతుబరి. పదెకరాల పొలం, యిల్లూ వాకిలీ, పిల్లా జల్లా—చాలా పెద్ద వరహా

వాడు" అనీ చెబుతున్నాడు. ఇనస్పెక్టరు తలకాయి పోలీసు మంచి వాళ్ళని చెప్పిన వాళ్ళందరినీ విడిచి పెట్టేశాడు.

సొమ్ముపోయినవాళ్ళకి పోయిన సొమ్ము పోగా కాఫీ, భోజనం, కోడిగుడ్లూ. ఫలహారాలూ—వీటికి మరి కాస్తడబ్బు కాజేసి మర్నాడు ఠాణాకు చేరుకున్నారు. సొమ్ముపోయిన ఇంటి వాళ్ళకు వీళ్ళవల్ల దమ్మిడీ ఎత్తు లాభంకూడా లేదు. "ఇంకా బాగా విచారించి రేప్రొద్దున వస్తాసార్" అనిచెప్పి తలకాయ పోలీసు ఆ ఊళ్ళోనే ఉండిపోయాడు.

సాయంత్రమైంది, పల్లెటూళ్ళో జనం అలికిడి చాలా తగ్గిపోయింది. తను విడిపించినవాళ్ళ దగ్గరికెళ్ళి "చూశారా మిమ్మల్ని రక్షించాను. లేకపోతే ఏమైపోయేవారో తెలుసా? నేను ప్రొద్దున్నే వెళ్తున్నా. నా కిచ్చే........" అని దబాయించి అడిగాడు, పోలీసు జేబు రూపాయల్తో గలగల్లాడింది. కాని విడిపించిన వాళ్ళలో ఒకణ్ణి వెంటపెట్టుకొని ఠాణాకెళ్ళాడు. కారణం?....

"సార్ వీడొక్టి దొంగండీ" అన్నాడు తలకాయి పోలీసు. ఇనస్పెక్టరు "ఔను. నేనూ అదే అనుకుంటున్నాను" అన్నాడు కుర్చీలో నీరసంగా కూర్చొని కళ్ళు నలుపుకుంటూ. కొంచెం సేపుండి తలకాయిపోలీసు "సార్ ఈయన చాలా గొప్పవాడండీ. చాలా పెద్దమనిషి. కులానికంతకీ నాయకుడు" అన్నాడు। ఇనస్పెక్టరు ఆవళిస్తూ "ఔను, నేనూ అదే అనుకుంటున్నాను" అన్నాడు. తలపోలీసు ఆ వ్యక్తిని ఠాణాబయటికి తీసికెళ్ళి వదిలిపెట్టేశాడు. మళ్ళా ఠాణాలో కొచ్చేటప్పటికీ తలకాయపోలీసు ముఖంలో చిరునవ్వు। జేబులో రూపాయల గలగల॥

* * *

"బాబూ సొమ్ము దొరికితే దొరికింది లేకపోతేలేదుకాని నేనుమాత్రం పోయిందిపోగా చేతిదండగపెట్టుకొని మీరు రమ్మన్న చోటికల్లా వచ్చి దొంగసొమ్ములు తనిఖీ చెయ్యలేను" అని సొమ్ముపోయిన దమ్మన్న విసుక్కున్నాడు. "చూడిండీ సార్, మూడు రోజుల్లో మీసొమ్ము గాలించి తీసుకురాకపోతే నేను హెడ్‌కానిస్టేబుల్ని కాదు. ఏదో ఇన్నాళ్లనుంచీ తమ సొమ్ముకోసం కష్టపడుతున్నాను. మీదయ...." అన్నాడు తలకాయిపోలీసు,

* * *

రెండు సంవత్సరాల రెండుమాసాలు గడిచిన తరువాత పోయిన సొమ్ముకాక చేతిదండుగ రెండొందలు వదిలితే అప్పటికి దొరికింది। ఏమిటి? ఆయనకి సంబంధించిన నగలేమీ దొరక్కపోయినా ఒక తూట్లుపడ్డ పట్టుచీరె—అదైనా ఆయనదానో కాదో-మాత్రం సాధించారు పోలీసులు।

(కొంతవరకు ఆంటన్ షెకోవ్‌కు ఋణగ్రస్తుడను)

## స వ తి త ల్లి

ఈడువచ్చిన పిల్లలు "యివర" మెరిగి
కట్టు గుడ్డల నడుగంగ కసరితిట్టు
మారుబిడ్డల మాడ్చెడి మాత, నీకు
వందనములమ్మ! మున్నూరు వందనములు !!

★

పై కాలు కాలుజేర్చియు కావరమున
యింటి పనులన్ని చేయిస్తు, యీసడించి
తల్లి లేనట్టి పిల్లల తగిలికొట్టు
సవతి తల్లికి జోహారు సవినయముగ!!

★

విక్రయించిన పశువుల విధముగాను
మూడు ముళ్ళనుబడ్డ మరిమూడునాళ్ల
వేడుకేలేక పంపించు వేరుతల్లి
వందనములమ్మ! మున్నూరు వందనములు!!

పదియుమూడును వర్షాల ప్రాయమందె
కాపురానికి బంపిన కాంతనెపుడు
చూచిపోవని "జనకునిసుందరాంగి"
వందనములమ్మ! మున్నూరు వందనములు!!

★

కోమలాంగుల హృదయముల్ కోమలంబు
లనెడు నార్యోక్తి దిద్దిన యంబుజాక్షి
నీవుగద వీరనారివి? నిర్మలముగ
వందనములమ్మ! మున్నూరు వందనములు!!

—వి. రంగాదేవి.